# Official Spokesperson's response to a media query on status of MV Jag Anand and MV Anastasia

January 01, 2021

---

## M V జగ్ ఆనంద్ మరియు M V అనస్తాసియా స్థితిగతులపై మీడియా ప్రశ్నలకి అధికారిక ప్రతినిధి స్పందన

జనవరి 01, 2021

**M V జగ్ ఆనంద్, M V అనస్తాసియా స్థితిగతులపై మీడియా అడిగిన ప్రశ్నలకి అధికారిక ప్రతినిధి శ్రీ అనురాగ్ శ్రీవాస్తవ ఇలా మాట్లాడారు:**

"గ్రేట్ ఈస్టర్న్ షిప్పింగ్ కంపెనీకి చెందిన భారతీయ బల్క్ కార్గో నౌక M V జగ్ ఆనంద్ 2020 జూన్ 13 నుండి చైనాలోని హీబే ప్రావిన్స్‌లోని జింగ్‌టాంగ్ నౌకాశ్రయానికి సమీపంలో లంగరు వేయబడి, అందులో 23 మంది భారతీయ సిబ్బందులు ఉన్నారు. మరో నౌక, M V అనస్తాసియా, ఇందులో 16 మంది భారతీయ పౌరులు ఉన్నారు. అందులో సిబ్బందిగా, సెప్టెంబర్ 20, 2020 నుండి చైనాలోని కాఫీడియన్ ఓడరేవు సమీపంలో లంగరులో ఉన్నారు. ఈ రెండు నౌకలు తమ సరుకును అన్ లోడ్ చేయడానికి వేచి ఉన్నాయి. విపరీత ఆలస్యం కారణంగా సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతోంది. వీటి పట్ల మా సిబ్బంది పెరుగుతున్న క్లిష్ట పరిస్థితులతో తీవ్రంగా ఆందోళన కలిగిస్తున్నఈ రెండు కేసులను తీవ్రంగా అనుసరించబడుతోంది.

వీటితో పాటు, ఇతర దేశాల నుండి కూడా అనేక ఇతర నౌకలు తమ సరుకును దించే ప్రయత్నాలకి ఎదురు చూస్తున్నాయని తెలుస్తోంది.

బీజింగ్‌లోని మా రాయబార కార్యాలయం ఈ విషయాల్ని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ మరియు స్థానిక ప్రాంతీయ అధికారులతో పదేపదే చర్చిస్తోంది. ఓడలను డాక్ చేయడానికి అనుమతించాలని మరియు / లేదా సిబ్బందిని మార్చడానికి అనుమతించమని అభ్యర్థిస్తోంది. వారు గత కొన్ని నెలలుగా ఈ విషయాన్ని ప్రేరేపిస్తున్నారు. భారత రాయబారి ఈ సమస్యను వ్యక్తిగతంగా ఉప విదేశాంగ మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. చైనా రాయబార కార్యాలయంలో మంత్రిత్వ శాఖ కూడా ఈ సమస్యను అనుసరిస్తోంది.

స్థానిక అధికారులు విధించిన వివిధ COVID-19 సంబంధిత ఆంక్షల కారణంగా, ఈ నౌకాశ్రయాల నుండి సిబ్బంది మార్పును అనుమతించడం లేదని చైనా అధికారులు తెలియజేశారు. జింగ్టాంగ్ నౌకాశ్రయం నుండి సిబ్బంది మార్పు సాధ్యం కాదని, షిప్పింగ్ కంపెనీ / ఏజెంట్ చైనాలోని టియాంజిన్ నౌకాశ్రయం నుండి సిబ్బందిని ఏర్పరచడానికి దరఖాస్తు చేసుకోవచ్చునియూ మరియు స్థానిక అధికారులు వాటి పట్ల అభ్యర్థనలను స్వీకరించిన తర్వాత పరిశీలించబడుననియూ చైనా కి చెందిన MFA, నవంబర్ 2020 చివరలో తెలియజేసింది. ఆ ప్రకారం, సంబంధిత షిప్పింగ్ కంపెనీలను సిబ్బంది మార్పు దరఖాస్తులను త్వరగా చేయమని కోరింది.

షిప్పింగ్ కంపెనీలు తమ ప్రస్తుత లంగర్ పాయింట్ల నుండి ఓడలను, ప్రయాణ ప్రద లాజిస్టిక్‌లను పరిశీలిస్తున్నప్పుడు, మా ఎంబసీ సిబ్బంది మార్పును సులభతరం చేయడానికి బెర్తింగ్ ఆమోదాల కోసం టియాంజిన్‌లోని సంబంధిత అధికారులతో సంప్రతింపులు చేస్తోంది. సిబ్బంది మార్పుల రీత్యా స్థానిక చైనా అధికారుల ఆమోదాల కోసం తమ ప్రణాళికల్ని త్వరగా దాఖలు చేసేలా షిప్పింగ్ కంపెనీలను కూడా అభ్యర్థించడం జరిగింది.

M V అనస్తాసియా, కాఫీడియన్‌లోని ప్రస్తుత లంగర్ ప్రాంతాన సముద్రంలో సిబ్బంది మారే అవకాశాన్ని తనికీ చేస్తోందని తెలుసుకున్నాం. ఈ ప్రత్యామ్నాయాన్ని ప్రతిపాదించిన చైనా అధికారులకు మా రాయబార కార్యాలయం నిన్న లేఖ మూలంగా దీనికి అనుమతి కోరింది.

బీజింగ్‌లోని మన రాయబార కార్యాలయం బీజింగ్, హీబే మరియు టియాంజిన్‌లలోని చైనా అధికారులతో సన్నిహితంగా మరియు నిరంతరం సంప్రదిస్తూనే ఉంది. ముందస్తు తీర్మానం కోసం మంత్రిత్వ శాఖ న్యూ ఢిల్లీ లోని చైనా రాయబార కార్యాలయం ద్వారా కూడా ప్రయతిస్తోంది.
ఈ విషయంలో తమ సహాయాన్ని అందించడానికి సుముఖత వ్యక్తం చేస్తున్న చైనా వైపు ప్రకటనలను గుర్తించాము. నౌకా దళ పురోగతి రీత్యా తీవ్రమైన మానవత్వ పరిస్థితుల దృష్ట్యా, ఈ సహాయం అత్యవసరంగా, ఆచరణాత్మకంగా మరియు సమయానుసారంగా అందించబడుతుందని మనం ఆశిద్దాం.

మరిన్ని పరిణామాల వివరాలతో మేము త్వరలో మీ ముందుకొస్తాం.”

**న్యూఢిల్లీ**
**జనవరి 01, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.